ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శనివారం 26-09-2026 పేజీలు : 16





# అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి సెప్టెంబర్ 25 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

8 పేజీలో...



# ఐలమ్మ స్ఫూర్తితో

## ప్రజా ప్రభుత్వం.. సామాజిక న్యాయం

### ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఘన నివాళులర్పించారు. అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా భూమి, భుక్తి, హక్కుల కోసం ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.

5 పేజీలో...

# గణనాథుడి సన్నిధిలో కూన శ్రీశైలం గౌడ్!



- రాయదుర్గ్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే
- మెట్కన్‌గూడలో నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర): గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్న నేపథ్యంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

3 పేజీలో...

# మల్లంపల్లిలో స్వచ్ఛతపై సీతక్క గట్టి పిలుపు



- "చెత్త కనిపిస్తే ఊరుకోవద్దు.. ప్లాస్టిక్‌ను తరిమికొట్టాలి!"
- పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్షణ.. గ్రామాల రూపురేఖలు మార్చాలి

మల్లంపల్లి, సెప్టెంబర్ 25 ( విజన్ ఆంధ్ర ): గ్రామాల పరిశుభ్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించి గ్రామాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో నిండిన ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు.

8 పేజీలో...

### పెంట్లవెల్లి బాలికల ఉన్నత పాఠశాల

# విద్యార్థినుల ప్రతిభ

- జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతులు సాధన

కొల్లాపూర్,పెంట్లవెల్లి 25:(విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూల్ జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి డ్యాన్స్, సాంగ్స్, డ్రాయింగ్ పోటీల్లో పెంట్లవెల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచారు.

12 పేజీలో...

# ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా జనరల్ సెక్రటరీలుగా సోల్మన్ రాజు, అమృతయ్య!

- నూతన బాధ్యతలు చేపట్టిన వారికి కొలన్ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు
- శాలువాలతో సత్కరించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి

7 పేజీలో...



# సింగరేణి పరిహారం కోసం అక్రమ నిర్మాణాలు? తాడిచర్లలో కలకలం



## గణేష్ మండలి వద్ద ముస్లిం సోదరుల సందర్శన

బోథ్: సెప్టెంబర్ 25. (విజన్ ఆంధ్ర) గణేష్ ఉత్సవాల్లో భాగంగా సొనాల మండల కేంద్రంలోని వివేకానంద గణేష్ మండలి వద్దకు ముస్లిం సోదరులు విచ్చేశారు. ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకుని, ఉత్సవ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలి సభ్యులతో కలిసి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మతాలు వేరైనా మనమంతా భారతీయులమే, సోదరభావం మరియు పరస్పర గౌరవంతో కలిసి జీవించడమే మన సంప్రదాయం అని వారు పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాల్లో ముస్లిం సోదరులు పాల్గొనడం ద్వారా సొనాలలో నెలకొన్న మత సామరస్యం, ఐక్యత, సోదరభావం మరోసారి చాటిచెప్పినట్లయింది. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, ఇర్ల అభిలాష్, మృణాళ్, గణేష్ మండలి సభ్యులు, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

### సింగరేణి పరిహారం కోసం అక్రమ నిర్మాణాలు?మల్హార్ మండలం, తాడిచర్లలో వెలుగుచూస్తున్న ఆరోపణలు.



తాడిచర్ల సింగరేణి సంస్థ నుంచి పరిహారం పొందాలనే ఉద్దేశంతో తాడిచర్ల ప్రాంతంలో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే నిర్మాణాలు లేని ప్రాంతాల్లో కొత్తగా ఇళ్లు, ఇతర కట్టడాలు ఏర్పాటు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.సింగరేణి భూసేకరణ, పరిహారం ప్రక్రియలో భాగంగా నిర్మాణాలు మరియు ఆస్తులకు సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలిస్తున్న నేపథ్యంలో, ఈ తరహా నిర్మాణాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. నిర్మాణాలు ఎప్పుడు చేపట్టారు? అనుమతులు ఉన్నాయా? భూసేకరణ నోటిఫికేషన్‌కు ముందు లేదా తర్వాత నిర్మించారా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు.అక్రమంగా నిర్మించిన కట్టడాలకు పరిహారం చెల్లించకుండా, నిబంధనల ప్రకారం అర్హత ఉన్న వారికే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డులు మరియు నిర్మాణాల వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ వ్యవహారంపై రెవెన్యూ, పంచాయతీ, సింగరేణి అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

## రబీంద్రాలో వందేమాతరం 150వ ఉత్సవం

ముధోల్ : సెప్టెంబర్ 25: విజన్ ఆంధ్ర : ముధోల్‌లోని రబీంద్రా ఉన్నత పాఠశాలలో వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులు వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అసంవర్ సాయినాథ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో వందేమాతరం గేయం ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని నింపిందన్నారు. బంకించంద్ర చటర్జీ రచించిన'ఆనందమఠ్'నవలలో ఈ గేయంభాగమైందని తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆర్మూర్‌కు చేరుకున్న భారత మహా విశ్వకర్మ ఏక్తాయాత్ర

బాల్కొండ (నిజామాబాదు జిల్లా) విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 25:- భారతదేశ చరిత్రలో ఒక విశ్వకర్మ ఆర్గనైజేషన్ నుంచి మొట్టమొదటిసారి చేస్తున్న 1700 కిలోమీటర్ల మహాపాదయాత్ర విశ్వకర్మ ఏక్తాయాత్ర గురువారం రోజున ఆర్మూర్ కు చేరుకుంది.ఏక్తా యాత్ర కు ఆర్మూర్ లో విశ్వనాధుల పుష్పగిరి ని కలిసి సంఘీ భావం ప్రకటించిన విశ్వకర్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ్ మహిపాల్ చారి మాట్లాడుతూ.విశ్వనాధుల పుష్పగిరి సుదీర్ఘ పాదయాత్ర విశ్వకర్మల కోసం చేయడం విశ్వకర్మ సమస్యలపై గళం ఎత్తడం అభినందనీయమని చెప్పడం జరిగింది విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ విశ్వనాధుల పుష్పగిరి నేతృత్వంలో దేశవ్యాప్త విశ్వకర్మల ఐక్యత, సాంస్కృతిక పూర్వ వైభవం, సామాజిక సాధికారత, ఆర్థిక స్వావలంబన, రాజకీయ పునరేకీకరణే లక్ష్యంగా హైదరాబాదు నుండి ఢిల్లీ వరకు ఏడు రాష్ట్రాల గుండా 74 రోజులు సాగే 1700 కిలోమీటర్ల మహా పాదయాత్ర .. గల్లి నుంచి ఢిల్లీ వరకు విశ్వకర్మల పాదయాత్ర వలన ఢిల్లీలో రాజకీయ నాయకులకు చలనం వచ్చి విశ్వకర్మ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేసేలా యాత్ర కొనసాగుతుందని విశ్వనాధుల పుష్పగిరి స్పష్టం చేయడం జరిగింది ఇందులో పాదయాత్ర చేస్తున్న విశ్వనాధుల పుష్పగిరి గారికి సంఘం సభ్యులు నాయకులు విశ్వకర్మలు



అభినందనలు తెలియజేయడం జరిగింది. అనంతరం మహిపాల్ చారి గారిని విశ్వనాధుల పుష్పగిరి ఘనంగా సన్మానించడం జరిగింది కార్యక్రంలో అంబిడి హన్మండ్లు.. సుంకం శివకు మార్.నూనె సుదర్శన్. నర్సింలు.లింగం సుద్దాల శీను మరియు విశ్వకర్మ సంఘాల నాయకులు విశ్వకర్మ ప్రతినిధులు ఆర్మూర్ విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# వినాయకుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**-మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

**-విశ్వనాథ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25,(విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ స్వామి ఆలయం, లక్ష్మీ నారాయణ ఆలయంలో శుక్రవారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు డీసీసీ ఎగ్గడి భాస్కర్, మేయర్ ధర్ని మధుకర్ తో కలిసి గణనాథుడిని దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ గణపతి నిమజ్జనం భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు..గణపతి నిమజ్జనం సందర్భంగా భక్తులు, యువత, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అత్యంత జాగ్రత్తగా



వ్యవహరించాలని, చిన్నారులు మరియు వృద్ధుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.వినాయకుని ఆశీస్సులతో మంచిర్యాల జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ని స్థానిక కార్పొరేటర్ మాదంశెట్టి సత్యనారాయణ, ఆలయాల కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల జిల్లా ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు పూదరి తిరుపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు గుండ సుధాకర్, కార్పొరేటర్లు , నాయకులు, గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యా అధ్యాయానికి ఉపాధ్యాయురాలు అంకం అరుణ ఎంపిక



జన్నారం, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర) : విదేశీ విద్యా అధ్యాయానికి ఉపాధ్యాయురాలు అంకం అరుణ ఎంపికైంది. విదేశి విద్యా అధ్యాయంకోసం ప్రభుత్వ ఉపాధ్యాయులను ప్రభుత్వం ఫిన్లాండ్, ఇతర విదేశాలకు పంపుతున్న సందర్భంగా విద్యా విధానాన్ని అధ్యయనం చేయడా నికి రాష్ట్రవ్యాప్తంగా 32 మంది ఉపాధ్యాయులని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ధానిలో భాగం గా మంచిర్యాల జిల్లా నుండి జన్నారం మండలం లోని పోనకల్ గ్రామ పరిధికి చెందిన అక్కపల్లిగూ డ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అంకం కరుణ ఎంపికైంది. ఈ సందర్భంగా శుక్రవారం రోజు న మండల విద్యాధికారి రాజేందర్, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయు లు అజ్మీర రమేష్, నెమలికొండ కృష్ణ, కొంత మంజు ల, గంధం శ్రీలత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎన్.విజయకుమార్, చైర్మన్ రమాదేవి, పి ఆర్ టి యూ అధ్యక్షుడు కట్ట రాజమౌళి, ప్రధాన కార్యదర్శి అనుముల రాజన్న తదితరులు ఆమెను అభినం దించారు.

# జోనల్ స్థాయి నెట్ బాల్ పోటీలకు స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థుల ఎంపిక

జన్నారం, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర) : జోనల్ స్థాయి నెట్ బాల్ పోటీలకు స్లేట్ గ్రూప్ అఫ్ స్కూ ల్స్ విద్యార్థులు ఎంపికయ్యారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి నెట్ బాల్ క్రీడా పోటీల్లో జన్నారం మండలకేంద్రంలోని స్లేట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ విద్యార్థులు విశేష ప్రతిభ కన బరిచి జోనల్ స్థాయికి ఎంపికయ్యారని శుక్రవారం రోజున స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఏను గు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. అండర్ 17, అండర్ 14 బాల బాలికల విభాగాల్లో స్లేట్ సీబీఎస్ఈ స్కూల్ నుండి సాత్విక్, సాయి దీక్షిత్, రితిక, వర్నిని, శ్రీహి త, శ్రీవర్ష అదేవిధంగా స్లేట్ హైస్కూల్ నుండి హర్ష వర్ధన్, కార్తీక్, శ్రీనిత్య ,గాయత్రి దేవి, రిశ్విక్, ఆర్యన్, కృష్ణతేజ, అక్షరలు జోనల్ స్థాయి నెట్ బాల్ పోటీ లకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మ న్ శ్రీకాంత్ రెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ జోనల్ స్థాయిలో సైతం అత్యుత్తమ ప్రతిభ క నబరిచి మరిన్ని వి జయాలు సాధించాలని ఆకాం క్షించారు.అనంతరం స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డై రెక్టర్ ఏనుగు రజిత రెడ్డి , ప్రిన్సిపల్స్ శిరిన్ ఖాన్, ప్రియ శివ, వ్యాయామ ఉపాధ్యాయులు బానోత్ సంతోష్, మంతెన నగేష్, జోష్నా, వినోద్, నాగరాజ్ విద్యార్థులను అభినందించారు.





# అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ వాసాల నరేష్



జన్నారం, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవా లని కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ సూ చించారు. పోషణ మాసం కార్యక్రమాలలో భాగం గా శుక్రవారం రోజున జన్నారం మండలంలోని కి ష్టాపూర్ గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాస న, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నటువంటి సేవలను ఉపయోగించుకోవాలని క్రమం తప్పకుం డా గర్భిణీలు, బాలింతలు, పౌష్టికాహారం తీసుకో వాలని సూచించారు. అదేవిధంగా అంగన్వాడీ లోనే చిన్నారుల పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేయించాలని తల్లి తండ్రులను కోరారు. అనంత రం పౌష్టికాహార పదార్థాలు తయారు చేసుకొని తీ సుకుని వచ్చిన తల్లులకు బహుమతులు అంద చేసి పోషణపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. వాణి, ప్రధానోపా ధ్యాయులు సుధాకర్ నాయక్, రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయులు మధుసూదన్, స్కూల్ చైర్మన్ స్వప్న, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు స్వరూప, వనిత, యశోద, నస్రీన్ , సుమలత స్కూల్ ఉపాధ్యాయు లు, అంగన్వాడీ ఆయాలు, ఆశా, గర్భిణీ, బాలింత లు,పిల్లలు,తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నా రు.

# గండి మైసమ్మలో ఘనంగా సుపతం హోటల్ ప్రారంభం!

- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హాజరు
- నాణ్యమైన సేవలతో మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్ష

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర): గండి మైసమ్మ చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుపతం హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నూతనంగా హోటల్‌ను ఏర్పాటు చేసిన యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. వినియోగదారులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని సూచించారు. హోటల్ అభివృద్ధి చెందుతూ మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు బొగునూరి శ్రీనివాస్ రెడ్డి, రాము గౌడ్, బుచ్చిరెడ్డి, జిమ్మి దేవేందర్, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, కూన రాఘవేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గణనాథుడి సన్నిధిలో కూన శ్రీశైలం గౌడ్!

- రాయదుర్గ్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే
- మెట్కన్‌గూడలో నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర): గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్న నేపథ్యంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రాయదుర్గ్‌లో గణేష్ మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, మెట్టు సాయికుమార్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం భక్తులతో కలిసి గణేష్ ఉత్సవాల్లో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గాజులరామారం సర్కిల్ పరిధిలోని మెట్కన్‌గూడలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి ఆహ్వానం మేరకు కూన శ్రీశైలం గౌడ్ గణేష్ మండపాన్ని సందర్శించి గణనాథుడిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో నేమూరి రాములు గౌడ్, నరేష్ గౌడ్, రాకేష్ గౌడ్, స్థానిక నాయకులు అంజి ముదిరాజ్ తదితరులతో పాటు స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మొర్రిగూడ గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం

జన్నారం, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర) : మొర్రిగూ డ గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహిం చారు. శుక్రవారం రోజున జన్నారం మండలంలోని మొర్రిగూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ విజయ ఆ ధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంగ కవిత లు మాట్లాడుతూ గర్భి ణీ, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం ఎంతో కీలకమని అంగన్వాడీ కేంద్రా ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని సూచించా రు. అనంతరం పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించి పోషపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కా ర్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి , అంగన్వాడీ టీచర్లు తల్లులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఆకస్మిక తనిఖీ

ఉట్నూర్, సెప్టెంబర్ 25, (విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్యులు, నర్సుల అందుబాటుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్యం, సదుపాయాలు, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిసరాల్లో పరిశుభ్రత, శానిటైజేషన్ పక్కాగా పాటించాలని సూచించారు. అత్యవసర సమయాల్లో రోగులకు ఇబ్బందులు లేకుండా వైద్యులు, నర్సులు 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.



# భక్తిభావంతో గణనాథుడికి పూజలు !

- మహాదేవపురంలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన కమిటీ
- ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24 (విజన్ ఆంధ్ర): గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆకాంక్షించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మహాదేవపురం 277వ డివిజన్‌లో మహాదేవపురం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ.. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. గణేష్ ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యతను చాటిచెప్పేలా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాల సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, మహాదేవపురం అసోసియేషన్ కాలనీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, 125వ డివిజన్ అధ్యక్షుడు విజయరాంరెడ్డి, మాజీ కౌన్సిలర్లు మురళీయాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, కమలాకర్, తెలంగాణ సాయి, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ పర్శ శ్రీనివాస్, కాలనీ ప్రధాన కార్యదర్శి దుగ్గిల ప్రసాద్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు సాయిబాబా, అజయ్ ప్రసాద్ గుప్తా, నగేష్, గాలి పోచమ్మ నరసింహ, శివనాయక్, గౌస్, భాస్కర్, పవన్, అనిల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, దిలీప్, చందు తదితరులు పాల్గొన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రగతి నగర్‌లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు!

- మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి
- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కాలనీ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర): ప్రగతి నగర్ 2వ డివిజన్‌లోని శ్రీ మహాగణపతి దేవాలయం వద్ద వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి శ్రీ మహాగణపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ నిర్వాహకులు, కాలనీ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధి కలగాలని గణనాథుడిని ప్రార్థించారు. కార్యక్రమంలో 276 ప్రగతి నగర్ డివిజన్ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి, 294 బహదూర్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మైసిగారి శ్రీనివాస్, ఆంజనేయ వర్మ, వేణు, ఖయ్యూమ్, ఆలేటి శ్రీనివాస్, కాళిదాస్, రాములు నాయక్, సురేందర్ యాదవ్, సుబ్బు, మద్ది నారాయణ రెడ్డి, మేడ శ్రీనివాసరావు, హరీష్, రాజ్ రెడ్డి, సాంబశివరావు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే శ్రీ మహాగణపతి ఉత్సవ సమితి సభ్యులు, కాలనీ ప్రతినిధులు దివాకర్, డి. శ్రీనివాసరావు, గణపతి రావు, శ్రీ సాయి గౌడ్, వెంకటేష్, శ్రీకాంత్ పటేల్, విజయ్ భాస్కర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, రమేష్, మురళి, ప్రతాప్, రాంపుల్లా రెడ్డి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలో యాదగిరి గుట్ట పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ నాయకులు

భూపాలపల్లి సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర ) 27:09:2926 రోజున భూపాలపల్లి జిల్లా కేంద్రం లో.. అర్బన్ అధ్యక్షులు యాళ్ల సురేందర్ఆధ్వర్యంలో చలో యాదగిరి గుట్ట పోస్టర్ ఆవిష్కరణ చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి. మందల రవీందర్ రెడ్డి. జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్.. నియోజకవర్గ కన్వీనర్ పైడిపెల్లి రమేష్.రరాష్ట్ర నాయకులు పున్నం రవి మేకల సంపత్ కుమార్ యాదవ్. నరివెద్ది వెంకట నారాయణ,, జిల్లా అధికార ప్రతి ని ది బోయిని రాజన్న యాదవ్..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం. ఆత్మ గౌరవం ప్రధాన ఎజెండా గా ఫోరమ్ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ గారి అధ్యక్షతన జరిగే వార్షికోత్సవ సభలో గత 9 సంవత్సరాలుగా ఉద్యమ తిరును సమీక్షించుకుంటూ రానున్న



కాలం లో ప్రభుత్వం ద్వారా ఉద్యమ కారులకు రావాల్సినతెలంగాణా ఉద్యాకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ,250 గజాల ఇంటి స్థలం,మరియు జార్ఖండ్ తరహా లో 25000 రూపాయల పెన్షన్, విద్య వైద్య రంగాలలో కుటుంబం సభ్యులకు రిజర్వేషన్ సౌకర్యం, బస్సు మరియు రైలులలో ఉచిత ప్రయాణం సౌకర్యం తదితర డిమాండ్ లన్నింటిని సాధించుకొనే దిషగా ఉద్యమ కార్యాచరణ ఉంటుంది.. కావున భూపాలపల్లి జిల్లాలోని రాష్ట్ర జిల్లా మండల, గ్రామ ఉద్యమ కారులు.. ఉద్యమ కారుల ఫోరమ్ జిల్లా నాయకులు మండలఅధ్యక్షులు మండల బాధ్యులు అధిక సంఖ్యలో హాజరై విజవంతం చేయగలరని మనవి.

కార్యక్రమం లోగుజ్జా గంగన్న పాశం సాంబయ్య, బండారి రవి, ఎండీ అన్వర్, భీముని శరత్, కొమ్మర అశోక్, బంటు రమేష్, కృష్ణాకర్ ఊరుకొండ సుధాకర్,బాబర్ పాషా, మెట్టు ప్రభాకర్, రాజేశ్వర్ రావు. అల్లూరి శ్రీను గాజుల చందర్ మాధటి రంజిత్ రెడ్డి, జనగాం సురేష్ బొమ్మేరా రాజేశ్వరి, రాతిపెల్లి శారదా, లత,మర్రి రోజా శోభా, భూలక్ష్మి, రమా,తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం.. సామాజిక న్యాయం

హైదరాబాద్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఘన నివాళులర్పించారు. అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా భూమి, భుక్తి, హక్కుల కోసం ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని సీఎం పేర్కొన్నారు. ఆమె 131వ జయంతి సందర్భంగా ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం బీసీలు, పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దాదాపు 80 ఏళ్ల క్రితమే తెలంగాణ గడ్డపై దొరల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఐలమ్మ పోరాటానికి జంగ్ సైరన్ మోగించారని సీఎం గుర్తుచేశారు. సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మ వంటి వీర మహిళల స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని తెలిపారు. కోఠిలోని మహిళా విశ్వ విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టి ఆమె సేవలను స్మరించుకున్నామని సీఎం చెప్పారు. ఐలమ్మతో పాటు తెలంగాణ వీర మహిళలు చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు కూడా ఆదర్శమని అన్నారు. బీసీ విద్యార్థులకు మెరుగైన విద్య, గురుకులాలు, హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించడంతో పాటు యువత, మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు, గౌరవం, న్యాయం అందించడమే చాకలి ఐలమ్మకు అందించే నిజమైన నివాళి అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# బుల్లెట్లు వదిలి.. బ్యాలెట్ బాట!

## తెలంగాణలో మాజీ మావోయిస్టుల కొత్త రాజకీయ అడుగు'జన తెలంగాణ పార్టీ'తో ప్రజాస్వామ్య రాజకీయాల్లోకి ప్రవేశం.. ప్రజల్లో ఆసక్తికర చర్చ.

భూపాలపల్లి సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర )తెలంగాణలో రాజకీయాల్లో ఒక కొత్త రాజకీయ అధ్యాయం ప్రారంభం కాబోతుందా? ఒకప్పుడు అడవుల్లో సాయుధ పోరాటం చేసిన మాజీ మావోయిస్టులు, మాజీ నక్సలైట్లు ఇప్పుడు అదే సమాజం మధ్యకు వచ్చి బ్యాలెట్ ద్వారా మార్పు కోసం రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారా? ఈ ప్రశ్న ప్రస్తుతం తెలంగాణ రాజకీయ వర్గాల్లోనే కాకుండా ప్రజల్లోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.

ఇటీవల వెలువడిన పలు వార్తా కథనాల ప్రకారం 'జన తెలంగాణ పార్టీ' పేరుతో కొత్త రాజకీయ వేదికను ఏర్పాటు చేసేందుకు మాజీ మావోయిస్టులు, మాజీ నక్సలైట్లు, ప్రజాసంఘాల నాయకులు, పౌరహక్కుల ఉద్యమకారులు, అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తులు కలిసి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ నిర్మాణం, విధానపత్రం, ఎన్నికల ప్రణాళిక వంటి అంశాలపై కసరత్తు కొనసాగుతున్నట్లు సమాచారం.

ఇది కేవలం మరో రాజకీయ పార్టీ ఆవిర్భావం మాత్రమే కాదు. ఒకప్పుడు తుపాకీని రాజకీయ సాధనంగా భావించిన వ్యక్తులు ఇప్పుడు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ఎన్నికలు, ప్రజా తీర్పును రాజకీయ మార్పుకు సాధనాలుగా ఎంచుకోవడం ఒక ముఖ్యమైన పరిణామంగా చూడవచ్చు. పోరాటం మారింది.. లక్ష్యం మారకపోవచ్చు మాజీ మావోయిస్టుల రాజకీయ ప్రవేశాన్ని అర్థం చేసుకోవాలంటే వారి గత చరిత్రను మాత్రమే చూడటం సరిపోదు. భూమి, పేదరికం, సామాజిక అసమానతలు, గిరిజన హక్కులు, అట్టడుగు వర్గాల సమస్యలు, దోపిడీ, సామాజిక న్యాయం వంటి అంశాల చుట్టూ తెలంగాణలో దశాబ్దాలుగా వివిధ ప్రజా ఉద్యమాలు జరిగాయి. ఆ ఉద్యమాల్లో పాల్గొన్న కొందరు వ్యక్తులు ఇప్పుడు సాయుధ మార్గాన్ని విడిచిపెట్టి ప్రజాస్వామ్య రాజకీయాల ద్వారా అదే సామాజిక ప్రశ్నలను ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు తాజా పరిణామాలు సూచిస్తున్నాయి. అంటే మారుతున్నది కేవలం రాజకీయ పద్ధతి. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కు, సామాజిక న్యాయం కోసం పోరాడే ఆకాంక్ష మాత్రం కొనసాగవచ్చన్నది ఈ పరిణామానికి ఒక సానుకూల అర్థం.

### ప్రజల్లో ఎందుకు ఆసక్తి?

మాజీ మావోయిస్టుల పట్ల తెలంగాణ సమాజంలో ఒకే రకమైన అభిప్రాయం ఉందని చెప్పలేం. సాయుధ పోరాటం, హింస, ప్రాణనష్టం వంటి అంశాలపై తీవ్ర అభ్యంతరాలు ఉన్న వర్గాలు కూడా ఉన్నాయి. అయితే మరోవైపు పేదలు, రైతులు, గిరిజనులు, అట్టడుగు వర్గాలు, సామాజిక న్యాయం వంటి అంశాల కోసం గతంలో పోరాడిన వ్యక్తులు ఇప్పుడు ప్రజాస్వామ్య మార్గంలోకి రావడం పట్ల ఆసక్తి, సానుభూతి ఉన్న వర్గాలు కూడా ఉండవచ్చు. ఇదే ఈ కొత్త రాజకీయ ప్రయత్నానికి ఒక సామాజిక స్థలాన్ని కల్పించే అంశంగా మారవచ్చు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ చరిత్ర, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యలపై జరిగిన పోరాటాలు, అట్టడుగు వర్గాలతో మాజీ ఉద్యమకారులకు ఉన్న పరిచయం వంటి అంశాలు వారికి రాజకీయంగా ఉపయోగపడే అవకాశముంది.

అయితే ఈ సానుకూలత ఓట్లుగా మారుతుందా లేదా అనేది ఎన్నికల సమయంలోనే స్పష్టమవుతుంది. మాజీ మావోయిస్టులపై ప్రజల్లో ఉన్న సానుభూతి రాజకీయ మద్దతుగా ఒకప్పుడు అడవుల్లో పనిచేసిన వ్యక్తులు ఇప్పుడు అదే ప్రజల మధ్యకు వచ్చి

"ఇక తుపాకీ కాదు.. ప్రజల ఓటే మా ఆయుధం"

అనే రాజకీయ సందేశాన్ని తీసుకెళితే, అది తెలంగాణలో ఒక ప్రత్యేకమైన రాజకీయ చర్చకు దారితీయవచ్చు.

ఇటీవలి కాలంలో అనేక మంది మావోయిస్టులు లొంగిపోయి జనజీవన స్రవంతిలోకి వస్తున్న పరిణామం కూడా ఈ మార్పుకు నేపథ్యంగా ఉంది. సెప్టెంబర్ 2026లో నిజామాబాద్‌కు చెందిన మాజీ మావోయిస్టు నాయకురాలు సుశీలారాణి 34 ఏళ్ల ఉద్యమ జీవితానికి ముగింపు పలికి లొంగిపోయినట్లు వార్తలు వచ్చాయి.

అదే సమయంలో మాజీ మావోయిస్టుల రాజకీయ ప్రవేశంపై తెలంగాణలో ఇప్పటికే చర్చ మొదలైందని పలు వార్తా విశ్లేషణలు పేర్కొంటున్నాయి.

కొత్త పార్టీ ఆవిర్భావం సహజంగానే ప్రధాన రాజకీయ పార్టీలకు కొత్త రాజకీయ సమీకరణాలపై ఆలోచించే పరిస్థితిని కల్పిస్తుంది.

అయితే "రాజకీయ నాయకుల్లో గుండెలు పరుగెడుతున్నాయి" అని ఇప్పుడే చెప్పడం కంటే---

"మాజీ మావోయిస్టులు ప్రజాస్వామ్య రాజకీయాల్లోకి వస్తే వారి సామాజిక ప్రభావం ఎంతవరకు ఓటు రాజకీయంగా మారుతుంది?"

అనే ప్రశ్న మరింత ప్రాముఖ్యమైనది.

కొత్త పార్టీ యువత, విద్యావంతులు, నిరుద్యోగులు, రైతులు, కార్మికులు, బీసీ--ఎస్సీ--ఎస్టీ వర్గాలు, ప్రజాస్వామిక హక్కుల కోసం పనిచేసే వర్గాలను ఆకర్షించగలిగితే తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు అవకాశం ఏర్పడవచ్చు.

మాజీ నక్సలైట్ నేపథ్యం నుంచి ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చి ప్రజాప్రతినిధిగా ఎదిగిన ఉదాహరణ తెలంగాణలో ఉంది

ములుగు ఎమ్మెల్యే సీతక్క గతంలో సిపి గ్రూప్ ఉద్యమంలో పనిచేసి, అనంతరం ప్రధాన స్రవంతి రాజకీయాల్లోకి వచ్చారు. ఆమె రాజకీయ ప్రయాణం మాజీ నక్సలైట్ నేపథ్యం ఉన్న వ్యక్తులు ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలోకి వచ్చి ప్రజాప్రతినిధులుగా ఎదగగలరనే విషయానికి ఒక ఉదాహరణగా ములుగు యంఎల్ఏ దనసరి అనసూయ నిలిచింది .ఉద్యమకారుడు అంటే తప్పనిసరిగా ఒకే రకమైన రాజకీయ భవిష్యత్తు ఉంటుందని చెప్పలేం. ప్రజలతో వారి సంబంధం, రాజకీయ విధానం, వ్యక్తిగత విశ్వసనీయత, ప్రజా సమస్యలపై వారి వైఖరి కీలకం.

'జన తెలంగాణ పార్టీ' ముందున్న అసలు పరీక్ష

వార్తల ప్రకారం ప్రతిపాదిత పార్టీ ఉచిత, నాణ్యమైన విద్య, ప్రజారోగ్యం, యువతకు ఉపాధి, రైతు సమస్యలు, ప్రశ్నించే స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి అంశాలను తన విధానాల్లో ముందుకు తీసుకురావాలని భావిస్తోంది. ఇవి తెలంగాణలోని విస్తృత ప్రజానీకానికి సంబంధించిన అంశాలే. అయితే ఒక కొత్త పార్టీ ప్రజల్లో బలపడాలంటే కేవలం గత పోరాట చరిత్ర సరిపోదు.

### ప్రజలు అడిగే ప్రశ్నలు ఇవి---

ఉద్యోగాలు ఎలా కల్పిస్తారు?

రైతులకు ఏం చేస్తారు?

బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సామాజిక న్యాయం ఎలా అందిస్తారు?

ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను ఎలా బలోపేతం చేస్తారు?

అవినీతిని ఎలా ఎదుర్కొంటారు?

గ్రామీణ తెలంగాణకు ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత ఇస్తారు?

యువతకు ఎలాంటి భవిష్యత్ చూపిస్తారు?

ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వగలిగితేనే గత పోరాట చరిత్ర ప్రస్తుత రాజకీయ శక్తిగా మారే అవకాశం ఉంటుంది.

'తుపాకీ నుంచి ఓటు'.. ఇది ఒక సానుకూల మార్పు

ఏ రాజకీయ సిద్ధాంతం, ఏ ఉద్యమ చరిత్ర అయినా ప్రజాస్వామ్య పరిధిలోకి వచ్చి ప్రజల తీర్పును స్వీకరించడం ప్రజాస్వామ్యానికి ఒక సానుకూల పరిణామంగా చూడవచ్చు. ఎన్నికల్లో గెలవాలంటే తుపాకీ అవసరం లేదు. ప్రజల విశ్వాసం అవసరం. అధికారం పొందాలంటే అడవి అవసరం లేదు. ప్రజల మధ్య ఉండాలి. ప్రజలను మార్చాలంటే బలప్రయోగం అవసరం లేదు. ప్రజల ఓటు, ప్రజల నమ్మకం, ప్రజల మద్దతు అవసరం. ఈ కోణంలో చూస్తే మాజీ మావోయిస్టులు రాజకీయ పార్టీ ఏర్పాటుకు ప్రయత్నించడం వారి గతానికి కొనసాగింపు కంటే వారి రాజకీయ పద్ధతిలో ఒక మౌలిక మార్పుగా చూడవచ్చు.

ప్రజలు ఆదరిస్తారా? ప్రస్తుతం ఖచ్చితంగా చెప్పగలిగేది ఒక్కటే- ప్రజల్లో ఈ పరిణామంపై ఆసక్తి ఏర్పడింది.

మాజీ మావోయిస్టుల గత పోరాట చరిత్ర వారికి ఒక ప్రత్యేక గుర్తింపును ఇచ్చింది. ఇప్పుడు అదే గుర్తింపును ప్రజాస్వామ్య రాజకీయ కార్యక్రమంగా మార్చగలరా అన్నదే అసలు ప్రశ్న.

వారు ప్రజల మధ్యకు వెళ్లి తమ గతాన్ని నిజాయితీగా సమీక్షించుకుంటూ, భవిష్యత్తుకు స్పష్టమైన రాజకీయ కార్యక్రమాన్ని ప్రకటించి, ప్రజా సమస్యలపై నిరంతరంగా పనిచేస్తే ప్రజల్లో ఉన్న సానుభూతి, ఆసక్తి రాజకీయ మద్దతుగా మారే అవకాశం ఉంది.

అది ఎంతవరకు జరుగుతుందో మాత్రం ఎన్నికల ప్రక్రియే తేల్చాలి.

తెలంగాణ రాజకీయాల్లో కొత్త సంభాషణకు అవకాశం

తెలంగాణలో ఇప్పటికే రెండు ప్రధాన రాజకీయ శక్తుల మధ్య పోటీతో పాటు వివిధ సామాజిక, ప్రాంతీయ, వామపక్ష, ప్రజాస్వామిక వర్గాలు తమ స్థానం కోసం ప్రయత్నిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో మాజీ మావోయిస్టుల ఆధ్వర్యంలో కొత్త రాజకీయ వేదిక ఏర్పడితే అది కేవలం ఒక పార్టీ పోటీగా కాకుండా -

"తెలంగాణలో అభివృద్ధి అంటే ఏమిటి?"

"సామాజిక న్యాయం అంటే ఏమిటి?"

"అధికారంలో అట్టడుగు వర్గాల భాగస్వామ్యం ఎంత?"

"ప్రజల సమస్యలకు రాజకీయ వ్యవస్థ ఎంతవరకు స్పందిస్తోంది?"

అనే ప్రశ్నలను మళ్లీ రాజకీయ చర్చలోకి తీసుకురాగలదు.

ఒకప్పుడు తుపాకీ పట్టిన చేతులు ఇప్పుడు బ్యాలెట్‌ను పట్టుకోవాలని నిర్ణయించుకోవడం చరిత్రలో ఒక ఆసక్తికరమైన మలుపు.

బుల్లెట్లతో కాదు.. బ్యాలెట్లతో మార్పు.

అడవుల్లో కాదు.. ప్రజల మధ్య రాజకీయ పోరాటం.

బలంతో కాదు.. ప్రజల విశ్వాసంతో అధికారాన్ని సాధించాలనే ప్రయత్నం. మాజీ మావోయిస్టుల కొత్త రాజకీయ ప్రయాణం విజయవంత మవుతుందా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేం. కానీ వారు ప్రజాస్వామ్య వ్యవస్థలోకి వచ్చి ప్రజల తీర్పును కోరడం తెలంగాణ రాజకీయాల్లో ఒక కొత్త సంభాషణకు మాత్రం అవకాశం కల్పిస్తోంది. గతం వారికి గుర్తింపును ఇచ్చి ఉండవచ్చు. భవిష్యత్తు మాత్రం ప్రజలతో ఉన్న సంబంధమే నిర్ణయిస్తుంది. చివరికి రాజకీయాల్లో అసలైన శక్తి తుపాకీలో కాదు- ప్రజల ఓటులో ఉంది.

# గణపతి పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య....

బెల్లంపల్లి సెప్టెంబర్ 25 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లి పట్టణం కాల్‌టెక్స్ కెమికల్ ప్రాంతంలోని హనుమాన్ మందిరంలో గణేష్ నవరాత్రుల ముగింపు వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి సహస్రనామ అభిషేకం, హోమం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. వేద మంత్రోచ్చారణలు, గణపతి నామస్మరణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వందేమాతరం 150 ఏళ్ల గర్వకారణం!

## తల్లి భారతికి నిత్య వందనం..

## 'నమామి భారతం'లో దావ స్వాతి



బెల్లంపల్లి సెప్టెంబర్ 25 విజన్ ఆంధ్ర : భారత స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన 'వందేమాతరం' గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యాభారతి అఖిల భారత విద్యాసంస్థల ఆధ్వర్యంలో తిలక్ స్టేడియంలో 'నమామి భారతం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్‌బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం గీతం భారతీయుల్లో దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని రగిలించిన చారిత్రక గీతమని దావ స్వాతి పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశం కోసం వారు చేసిన పోరాటాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వందేమాతరం 150 ఏళ్ల ప్రస్థానం దేశ ప్రజలకు గర్వకారణమని, తల్లి భారతికి ప్రతి ఒక్కరూ నిత్యం వందనం చేయాలని అన్నారు. దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం, జాతీయ భావాలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువతలో దేశభక్తి భావాలను మరింతగా పెంపొందించేందుకు విద్యాసంస్థలు, ప్రజా సంఘాలు కృషి చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో విద్యాభారతి ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, దేశభక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్య దరఖాస్తుల గడువు పొడిగింపు

మందమర్రి, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర) : సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వృత్తి విద్య శిక్షణ కోర్సుల దరఖాస్తులు అక్టోబర్ 1 తేదీ వరకు గడువు పొడిగించినట్లు డిజియం పర్సనల్ సిహెచ్ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలు,యువత స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా టైలరింగ్,ఫ్యాషన్ డిజైనింగ్,బ్యూటీషియన్, కంప్యూటర్ డిటిపి వంటి కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

# మల్లంపల్లిలో స్వచ్ఛతపై ఉక్కు సంకల్పం

**- చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే కుదరదు.. వ్యర్థాల వేరు సేకరణ తప్పనిసరి: అధికారులు**



మల్లంపల్లి, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర): మల్లంపల్లి గ్రామంలో పారిశుధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. స్వచ్ఛత హీ సేవా--2026 కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రజలకు వ్యర్థాల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై అధికారులు స్పష్టమైన సూచనలు చేశారు. రూరల్ డెవలప్‌మెంట్ స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి గ్రామంలో పర్యటించి పారిశుధ్య పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.


ఇళ్ల నుంచి వెలువడే చెత్తను తడి, పొడి, పారిశుధ్య, ప్రత్యేక వ్యర్థాలుగా వేరు చేసి సేకరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు. చెత్తను రోడ్లపై, కాలువల్లో, ఖాళీ స్థలాల్లో పడేయడం వల్ల పారిశుధ్య సమస్యలు తీవ్రతరం కావడంతో పాటు ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని అధికారులు పిలుపునిచ్చారు. వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం ద్వారా వాటి నిర్వహణ సులభమవడంతో పాటు పునర్వినియోగానికి అవకాశం కలుగుతుందని వివరించారు. గ్రామ పారిశుధ్యం కేవలం పంచాయతీ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యం లేకుండా సంపూర్ణ స్వచ్ఛత సాధ్యం కాదని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచే స్వచ్ఛతకు శ్రీకారం చుట్టాలని, రోడ్లు, కాలువలు, పరిసర ప్రాంతాల్లో చెత్త లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించి మల్లంపల్లిని పరిశుభ్రమైన, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు!

- **ప్రగతి నగర్ NRI కాలనీలో వేడుకల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి**
- **ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అభినందనలు**
- **ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించే ఆధ్యాత్మిక కార్యక్రమాలు: హన్మంత్ రెడ్డి**

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర) : ప్రగతి నగర్ చీ=× కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో 276 ప్రగతి నగర్ డివిజన్ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి, 294 బహదూర్‌పల్లి డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలేటి శ్రీనివాస్, రామచందర్, రవి తదితరులు పాల్గొన్నారు.



# డీసీసీ ప్రధాన కార్యదర్శి విట్టల్ కాంబ్లెకు సన్మానం

**- మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి**



ముధోల్ : సెప్టెంబర్ 25 : విజన్ ఆంధ్ర. ముధోల్ మండలం బోరేగాం గ్రామానికి చెందిన విట్టల్ కాంబ్లెను నిర్మల్ జిల్లా డీసీసీ జనరల్ సెక్రెటరీ, ఎస్సీ డిపార్ట్మెంట్ పదవికి నియమితులైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విట్టల్ కాంబ్లె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కష్టపడి పనిచేస్తానని ఆయన అన్నారు. పార్టీ లక్ష్యాల సాధన కోసం ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్, డీసీసీ సెక్రెటరీ ఎస్సీ డిపార్ట్మెంట్ గౌతం, ముధోల్ మండల అధ్యక్షుడు సాహెబ్‌రావ్ కిష్టయ్య, ఉపాధ్యక్షుడు వంశీకృష్ణ పీఏసీఎస్ చైర్మన్ సాయిరాం, ముధోల్ సర్పంచ్ ఎజాజుద్దీన్, తరోడ సర్పంచ్ అరిఫుద్దీన్, వెంకటాపూర్ సర్పంచ్, విట్టోలి సర్పంచ్ దిగంబర్, విట్టోలి తండా సర్పంచ్ కాంతారావు, మాజీ సర్పంచులు రాంరెడ్డి, సాయినాథ్, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ గౌడ్, మాగదుమ్, నాయకులు రాజారెడ్డి, రాజేశ్వర్, నాగేష్, సాయినాథ్, సుధాకర్, శుద్ధోధన్, మనోరంజన్, గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లుల సంగీతను సన్మానించిన బీజేపీ నాయకులు

బెల్లంపల్లి సెప్టెంబర్ 25 విజన్ ఆంధ్ర: భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జిగా నల్లుల సంగీత ఎన్నికైన సందర్భంగా బీజేపీ నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. బెల్లంపల్లిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమ్మ రాజుల శ్రీదేవి, మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు పట్టి వెంకటకృష్ణ, బెల్లంపల్లి అధ్యక్షురాలు దార కళ్యాణి, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు నల్లుల సంగీతను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, మహిళా మోర్చా కార్యకలాపాల విస్తరణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భోసి వరసిద్ధి కర్ర వినాయకుని లడ్డూకు రూ.71 వేల వేలం



తానూర్ : సెప్టెంబర్ 25: విజన్ ఆంధ్ర. తానూర్ మండలం భోసి గ్రామంలో శ్రీ వరసిద్ధి కర్ర వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వినాయకునికి సమర్పించిన లడ్డూను పసుల భోజన్న రూ.71 వేలకు దక్కించుకున్నారు. అలాగే పాలక బలపాన్ని మదస్తు ఎంగులు రూ.12 వేలకు, కండువాను కనకాపూర్ లక్ష్మణ్ రూ.5,500కు, కాపీ పెన్నును జక్కు హన్మండ్లు రూ.5,100కు, చిన్న కండువాను సబ్బన్ రఘు రూ.2,800కు వేలం పాటలో దక్కించుకున్నారు. భక్తులు పోటీపడి వేలంలో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని వినాయక ఉత్సవాల నిర్వహణతో పాటు ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుపతం హోటల్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

? గండిమైసమ్మ--డీ.పోచంపల్లిలో నూతన హోటల్, బ్యాంకెట్ హాల్ ప్రారంభం

? నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని గండిమైసమ్మ--డీ.పోచంపల్లి ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుపతం హోటల్స్ అండ్ బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన ఆతిథ్య సేవలు అందిస్తూ మంచి ఆదరణ పొందాలని, వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. స్థానికంగా నూతన వ్యాపార సంస్థలు ఏర్పాటవడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా జనరల్ సెక్రటరీలుగా సోల్మన్ రాజు, అమృతయ్య!

- నూతన బాధ్యతలు చేపట్టిన వారికి కొలన్ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు
- శాలువాలతో సత్కరించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీలుగా సోల్మన్ రాజు, కోడమగుండ్ల అమృతయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని వారు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా నియమితులైన సోల్మన్ రాజు, కోడమగుండ్ల అమృతయ్యలను కొలన్ హన్మంత్ రెడ్డి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ అప్పగించిన నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు, పార్టీకి సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన జనరల్ సెక్రటరీలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్



కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ఒత్తిడి ఎదుర్కొంటున్నానంటూ కౌన్సిలర్ ఆరోపణ

బెల్లంపల్లి సెప్టెంబర్ 25 విజన్ ఆంధ్ర:
మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి
భర్త దావ రమేష్ వేధిస్తున్నారు అంటూ మున్సిపల్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు నాయకుల నిరసన..

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
తాను బీఆర్ఎస్ తరపున కౌన్సిలర్‌గా గెలిచినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి భర్త దావ రమేష్ గత ఆరు నెలలుగా తనపై ఒత్తిడి తెస్తున్నారని ఆరో వార్డు కౌన్సిలర్ కృష్ణవేణి ఆరోపించారు. కాంగ్రెస్‌లో చేరే ఉద్దేశం తనకు లేదని పలుమార్లు స్పష్టం చేసినప్పటికీ ఒత్తిడి కొనసాగుతోందని ఆమె తెలిపారు. కౌన్సిల్ సమావేశాల సందర్భంగా అధికారులు తనకు ఫోన్ చేయడం, బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి నిరసన కార్యక్రమాల్లో పాల్గొనవద్దని సూచించడం జరుగుతోందని కృష్ణవేణి పేర్కొన్నారు. అలా చేస్తే వార్డులో అభివృద్ధి పనుల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని కొందరి ద్వారా తనకు చెప్పించారని ఆమె ఆరోపించారు. గత ఆరు నెలలుగా ఆరో వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని కృష్ణవేణి తెలిపారు. వార్డు సమస్యలపై మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ తగిన స్పందన లేదని ఆమె పేర్కొన్నారు.

ఆర్పీ నియామకంపై వివాదం

గత ఆగస్టులో ఆరో వార్డుకు బొడ్డు లలితను ఆర్పీగా ఎన్నిక చేసినట్లు




కృష్ణవేణి తెలిపారు. అయితే ఆమె నియామకం అనంతరం కొన్ని సమస్యలు తలెత్తాయని, తనతో పాటు ఆర్పీపై కూడా ఒత్తిడి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తాను కాంగ్రెస్‌లో చేరకపోతే ఆర్పీని తొలగిస్తామని కొందరి ద్వారా సమాచారం పంపినట్లు ఆమె ఆరోపించారు.

మున్సిపల్ చైర్ పర్సన్ దావ రమేష్ అధికార దుర్వినియోగంతో మున్సిపల్ అధికారులతో ఆర్ పి ని తొలగించేందుకు ఒక పథకం ప్రకారం నోటీసులు జారీ చేయడం జరిగింది, అందులో పేర్కొన్న అంశాలు వాస్తవం కాదని కృష్ణవేణి చెబుతున్నారు. తమ వద్ద సంబంధిత ఆధారాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. అయితే ఆర్పీకి నోటీసులు జారీ చేయడానికి అధికారికంగా పేర్కొన్న కారణాలు, తదుపరి చర్యలపై సంబంధిత మున్సిపల్, మెప్మా అధికారులు వివరణ

**మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి**
**భర్త దావ రమేష్ వేధిస్తున్నారు అంటూ మున్సిపల్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు నాయకుల నిరసన..**

ఇవ్వాల్సి ఉంది.

నిఘా పెడుతున్నారని ఆరోపణ

తాము ఎక్కడికి వెళ్తున్నాం, ఎవరిని కలుస్తున్నామనే విషయాలను తెలుసుకునేందుకు కొందరిని తమ వెంట పంపిస్తున్నారని, తమ కదలికలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సేకరిస్తున్నారని సమాచారం అందిందని కృష్ణవేణి ఆరోపించారు. దీనిపై తమకు ఆందోళన కలుగుతోందని తెలిపారు.
తన ఆరోపణలపై చైర్‌పర్సన్ దావ స్వాతి, ఆమె భర్త దావ రమేష్, మున్సిపల్, మెప్మా అధికారులు తమ వివరణ ఇవ్వాలని కోరిన స్పందించకుండా బెదిరిస్తున్నారని ఆరోపించారు.

మున్సిపల్ చైర్మన్ ఆమె భర్త దావా రమేష్ రాజకీయ కారణాలతో తనపై, ఆర్పీపై ఒత్తిడి తెస్తున్నారని కృష్ణవేణి ఆరోపిస్తూ,

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేసి వాస్తవాలను వెల్లడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సుదర్శన్ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు పలకల పంపిణీ

జన్నారం, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారంరోజున పూర్ణచందర్ రావు (పిసిఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు విద్యాభ్యా సానికి ఉపయోగపడేల 50 పలకలను చిన్నారుల కు అందజేశారు. చిన్నారుల్లో విద్యపై ఆసక్తిని పెం పొందించడంతో పాటు, వారి ప్రాథమిక విద్యకు అ వసరమైన సామగ్రిని అందించేందుకు పీసీఆర్ ఫౌం డేషన్ ముందుకు రావడం పట్ల పలువురు అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్, పీసీఆర్ ఫౌండేషన్ వ్యవ స్థాపకులు ముదుగు ప్రవీణ్, ఫౌండేషన్ సభ్యులు నోముల రాజ్ కుమార్, కొత్త శ్రీనివాస్, కానగంటి దేవయ్య, సాయి కిరణ్, ఇప్ప మహేష్, అంగన్వాడీ సూపర్వైజర్ పి. వాణి, ఉ పాధ్యాయులు సుధాకర్ నాయక్ , అంగన్వాడీ టీచర్లు స్వరూప, వనిత, యశోద తది తరులు పాల్గొన్నారు.

## పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి



మందమర్రి, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులు ప్రతి రోజు పోషక విలువలు కలిగిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం ద్వారా అనీమియాను నివారించవచ్చని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి డీవైసీఎంఓ మధు కుమార్ తెలిపారు. శుక్రవారం మందమర్రి కల్యాణిఖని సింగరేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు రక్తహీనత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీడియాట్రిషన్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ ఆకుకూరలు,పప్పు ధాన్యాలు,కూరగాయలు,పండ్లు,కోడిగుడ్లు తీసుకోవాలని సూచించారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రమేష్ తో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ఈ క్రమంలో మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు తడి చెత్త, పొడి చెత్త లను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## ఐసీడీఎస్ సీడీపీఓ రాజశ్రీ



తానూర్ : సెప్టెంబర్ 25: విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ముధోల్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ రాజశ్రీ, తానూర్ మండల సూపర్వైజర్ నిఖిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ రాజశ్రీ మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ పౌష్టిక విలువలు కలిగిన ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు తమ ఆరోగ్యంతో పాటు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండటంతో పాటు పిల్లల ఎదుగుదల మెరుగుపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆయుర్వేదిక్ వైద్యురాలు డాక్టర్ లలిత కూడా మహిళలకు పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించి, గర్భిణులు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అనంతరం మహిళలు, చిన్నారులకు పౌష్టికాహారంపై పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నిఖిత, గ్రామపంచాయతీ సర్పంచ్ సుగంధ, కార్యదర్శి షఫీక్, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ముధోల్ రోజా, అంగన్‌వాడీ టీచర్లు వందన, శోభ, మనీషా, సావిత్రి, అనిత, సరస్వతి, సురేఖ, చంద్రకళ, నందబాయి, వాణి, సంగీత, సవిత, అర్చన, లక్ష్మి తదితరులతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ ఎన్ ఆర్ ఐ కాలనీలో గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కొలన్ హన్మంత్ రెడ్డి:



ప్రగతి నగర్ ఎన్ ఆర్ ఐ కాలనీలో గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కొలన్ హన్మంత్ రెడ్డి:
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబరు 25 (విజన్ ఆంధ్ర బ్యూరో): ఎన్ఆర్ఐ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం హనుమంత్ రెడ్డి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో 276 ప్రగతి నగర్ డివిజన్ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి, 294 బహదూర్‌పల్లి డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలేటి శ్రీనివాస్, రామచందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో స్వచ్ఛతపై సీతక్క గట్టి పిలుపు

- **"చెత్త కనిపిస్తే ఊరుకోవద్దు.. ప్లాస్టిక్‌ను తరిమికొట్టాలి!"**
- **పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్షణ.. గ్రామాల రూపురేఖలు మార్చాలి**

మల్లంపల్లి, సెప్టెంబర్ 25 ( విజన్ ఆంధ్ర ): గ్రామాల పరిశుభ్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించి గ్రామాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో నిండిన ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. మల్లంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. రూరల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మి ఐఏఎస్‌తో కలిసి మంత్రి సీతక్క కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొని, ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. "పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం.. పరిశుభ్రమైన వాతావరణంతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్" అని మంత్రి పేర్కొన్నారు. రోడ్లు, పాఠశాలలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో మంత్రి మొక్క నాటారు. మొక్కలు నాటడంతో బాధ్యత ముగియదని, వాటిని పెంచి సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి కర్తవ్యమని తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి పీపీఈ కిట్లు అందజేశారు. వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల్లో పర్యావరణం, పరిశుభ్రతపై అవగాహన పెంచేందుకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

స్వచ్ఛత ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే కాకుండా ప్రజల నిత్య బాధ్యతగా మారాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. మహిళా సంఘాలు, యువత, విద్యార్థులు, ప్రజలు శ్రమదాన కార్యక్రమాల్లో భాగస్వాములై తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, డీపీవో వెంకయ్య, డీఆర్‌డీవో రవీందర్, ఎంపీవో రహీం, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఆకర్షణ యూత్ అసోసియేషన్ లడ్డూ, కలశం వేలంలో రికార్డు ధర



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబరు 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామంలో ఆకర్షణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వినాయక మండపంలో లడ్డూ, కలశం వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా లడ్డూ, కలశానికి రికార్డు ధర పలికిందని మండప నిర్వాహకులు తెలిపారు. లడ్డూను గ్రామానికి చెందిన సుంకరి సతీష్ రూ. 1,05,016కు దక్కించుకున్నారు. అలాగే కలశాన్ని సుంకరి అజయ్ రూ. 1,09,116కు వేలంలో కైవసం చేసుకున్నారు. సముద్రాల గ్రామంలో ఇన్నేళ్లుగా నిర్వహిస్తున్న లడ్డూ, కలశం వేలంలో ఇంత భారీ ధర పలకడం ఇదే తొలిసారి అని ఆకర్షణ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు పూల శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా నిర్వహించిన లడ్డూ లక్కీ డ్రాలో టోకెన్ నంబర్ 59కు చెందిన పొన్నాల చైత్ర విజేతగా నిలిచారు.

## కార్యకర్తలే బీఆర్ఎస్‌కు బలం.. కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు

- ములుగులో ముఖ్య కార్యకర్తల సమావేశం..
- ప్రభుత్వ హామీల అమలుపై ప్రజల్లోకి వెళ్లాలని పిలుపు



ములుగు, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర): పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల్లో ఉండాలని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ములుగు మండల తాజా మాజీ అధ్యక్షుడు సనికొమ్ము రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు.

పార్టీ బలోపేతం, కార్యకర్తల సమస్యలు, గ్రామస్థాయి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నాగజ్యోతి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు పరిస్థితిపై ప్రజలకు వాస్తవ సమాచారాన్ని తెలియజేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ప్రస్తుత ప్రభుత్వ పాలనపై బడే నాగజ్యోతి విమర్శలు చేశారు. ములుగు నియోజకవర్గంలో మూడేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిపై మంత్రి సీతక్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరా, 22-ఏ భూముల అంశంపై ప్రభుత్వ తీరును ప్రశ్నించారు.

కార్యకర్తల ఐక్యతే పార్టీకి ప్రధాన బలమని, గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాబోయే పార్టీ కమిటీల్లో యువతకు ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు.

సమావేశంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు సనికొమ్ము రమేష్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తోటపల్లి గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ఏడు బోర్వెల్ రీఛార్జ్ ఫీట్లు నిర్మాణం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 25 : సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ఏడు బోర్వెల్ రీఛార్జి పిట్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని తోటపల్లి గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీ, ఏఎంసీ వైస్ చైర్మన్ బంక చందు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ఏడు బోర్వెల్ రీఛార్జ్ పిట్లు నిర్మాణం పూర్తి చేసామని వాటిని ఉపయోగంలోనికి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఏ కంఠఊసి పరశురాం, పంచాయతీ కార్యదర్శి మహేందర్, మరియు వార్డ్ మెంబర్ రాజ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మెజర్మెంట్ తీసుకున్నారని తెలిపారు.

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు తుడుందెబ్బ నాయకుల ఘన సన్మానం



ఉట్నూర్, సెప్టెంబర్ 25, (విజన్ ఆంధ్ర) : ఆదివాసీల హక్కులు, రాజ్యాంగ చట్టాల అమలు కోసం తెలంగాణ అసెంబ్లీలో బలంగా ప్రస్తావించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

అసెంబ్లీలో ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, జీవో నంబర్ 3 ను పునరుద్ధరించాలని, ఐటీడీఏల ద్వారా 29 శాఖల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాలను తుడుందెబ్బ నాయకులు అభినందించారు. అలాగే పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో 75% ఆదివాసులకు కేటాయించాలని ఆదివాసీలకు సంబంధించిన ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఆయన చేసిన ప్రస్తావనకు ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీ సంస్కృతి, అస్తిత్వం, హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో అసెంబ్లీ వేదికగా తమ గొంతుక వినిపించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పెందోర్ దాదిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్క చిత్రు, సోయం శంకర్, గెడం లాలుప్రసాద్, పూసం జంగు, మెస్రం దానరాజ్, దుర్వ జైవంత్ రావు, ఆత్రం శ్యాంరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నియోజకవర్గంలో రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష...

బెల్లంపల్లి సెప్టెంబర్ 25 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసీల్దార్లతో శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో, కలెక్టర్ కుమార్ దీపక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ()లో మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి, హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన రీ-సర్వే ప్రక్రియలో గ్రామ నక్షాలు, వివిధ రకాల భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సాదా బైనామా, భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 22-ఏ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.

కాసిపేటలో అధికారుల పనితీరుపై పరిశీలన

అనంతరం కాసిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్-2026 హియరింగ్ ప్రక్రియను సబ్ కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు.

సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాల్లో పారిశుధ్యాన్ని



పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

అనంతరం కాసిపేట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీ-సర్వే, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.



## హైవేపై గుంతలకు స్వయంగా మరమ్మతులు.. ప్రజల భద్రతకు పెద్దపీట

- వర్షాలతో దెబ్బతిన్న జనగామ


-సూర్యాపేట జాతీయ రహదారిపై గుంతలను పూడ్చిన నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

లింగాల గణపురం సెప్టెంబర్ 25 విజన్ ఆంధ్ర జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని మండలం నెల్లుట్ల గ్రామ పరిధిలో జనగామ--సూర్యాపేట జాతీయ రహదారిపై వర్షాల కారణంగా ఏర్పడిన గుంతలను గ్రామ సర్పంచ్, లింగాల గణపురం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నర్సింగ రామకృష్ణ స్వయంగా పూడ్చి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

వర్షాల కారణంగా రహదారిపై పలుచోట్ల గుంతలు ఏర్పడి వాహనదారులకు ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో స్పందించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, గుంతలను పూడ్చే పనులను చేపట్టారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా, రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవడంపై గ్రామస్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ గంగాధర్, కుర్రేముల ఉపేందర్, గుర్రం సందీప్, అంబల మహేష్తో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రాలో లడ్డు గెలుపొందిన చిన్నారి శివాత్మిక

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25,(విజన్ ఆంధ్ర ) : వినాయక నవరాత్రి ఉత్సవాళ్ళో భాగంగా పట్టణంలోని గోపాల్వాడ హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో శుక్రవారం నిమజ్జనం సందర్బంగా లడ్డు లక్కీ డ్రా లో రాచకొండ శైలందర్ కూతురు శివాత్మిక గెలుచుకున్నారు.డ్రాలో గెలుపొందిన వారికి ఆలయ అర్చకులు నరసింహ చార్యులు కమిటీ సభ్యులు సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్బంగా రాచకొండ శైలందర్ మాట్లాడుతూ ఆ మహా గణపతి లడ్డు ప్రసాదం లక్కీ డ్రాలో మాకూతురు గెలుపొందడం ఆనందంగా ఉందన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.



# భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు

## →నల్లపోచమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

బోడుప్పల్, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బుడిగెజంగాల కాలనీలోని నల్లపోచమ్మ యూత్ అసోసియేషన్ మోతె రాజు ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమంలో కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోడుప్పల్ నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి నాయకులతో హాజరై గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. యువత ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజలను ఐక్యంగా నిలిపే ఆధ్యాత్మిక వేడుకలని అన్నారు. యువత సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని



ఆకాంక్షించారు. భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం మంచి సంప్రదాయమని అన్నారు. నల్లపోచమ్మ యూత్ అసోసియేషన్ సభ్యులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బందారపు శ్రీధర్ గౌడ్,పక్కిర్ హరినాథ్ రెడ్డి,కిషన్ చారి,పడతం లోకేష్,శ్రీనివాస్ రెడ్డి,కాటం రాజిరెడ్డి,పులకండ్ల కీర్తన్ రెడ్డి,అసోసియేషన్ సభ్యులు, యువకులు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# వరంగల్ విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి..

**→ తెలంగాణ ఆత్మగౌరవం కోసం మంత్రి పదవినే త్యాగం చేసిన మహనీయుడికి ఇదే సముచిత గౌరవం..**

**→27న జరగబోయే బాపూజీ జయంతి సందర్భంగా సీఎం ప్రకటన చేయాలి..**

**→పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్.**

భూపాలపల్లి సెప్టెంబర్ 25, రేగొండ (విజన్ ఆంధ్ర )తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును వరంగల్ విమానాశ్రయానికి పెట్టాలని పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల అధ్యక్షులు నామాల రమేష్ ప్రధాన కార్యదర్శి కటకం రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ కోసం మంత్రి పదవినే త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన బాపూజీ సేవలను చిరస్మరణీయంగా నిలిపేలా కొండా లక్ష్మణ్ బాపూజీ విమానాశ్రయంగా నామకరణం చేయాలని కోరారు. ఈ నెల 27న బాపూజీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మేరకు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పదవుల కంటే ప్రజల ఆకాంక్షలు,



తెలంగాణ ప్రాంత ప్రయోజనాలే ముఖ్యమని తన ఆచరణ ద్వారా బాపూజీ చాటిచెప్పారన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, అట్టడుగు వర్గాల హక్కుల కోసం బాపూజీ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. తెలంగాణ సమాజానికి కాకుండా ఆయన సేవలు పద్మశాలి సమాజానికి గర్వకారణమని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడి పేరును విమానాశ్రయానికి పెట్టడం ద్వారా ఆయన సేవలకు తగిన గౌరవం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేష్,బత్తులఆనంద్, సురేష్,మధు, రాజు, పద్మశాలీలు కోరుకుంటున్నారు.

# రేగొండలో ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు..

భూపాలపల్లి రేగొండ సెప్టెంబర్ 25( విజన్ ఆంధ్ర) భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రములో బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు

పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు దీన్ దయాల్ ఉపాధ్యాయ వారి ఆశయాలు ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గన్ రెడ్డి లింగారెడ్డి, మోత్కుపల్లి బుచ్చిరెడ్డి, మండల



ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేష్, బూత్ అధ్యక్షులు చల్ల విక్రం, కన్నబోయిన భాస్కర్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్





మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ లైన్ ఉన్నత పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, విద్యాబోధన, తాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతులను పరిశీలించారు.

పాఠశాలలో పారిశుధ్య నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్, ఇదే విధంగా నిరంతరం పరిశుభ్రతను కొనసాగించాలని సూచించారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాఠశాలలో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర..

భూపాలపల్లి జిల్లా,రేగొండ, సెప్టెంబర్ 25,(విజన్ ఆంధ్ర) రేగొండ మండలంలోని కోటంచ గ్రామానికి చెందిన పలుకూరి మృతుల కుటుంబాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు కోటంచ గ్రామానికి చెందిన కీర్తిశేషులు కావటి రజిత కుటుంబ సభ్యులను, కీర్తిశేషులు మోతుకూరి రాజేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు వీరి వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, కోటంచ ఆలయ మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి, బండి రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ సామల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాలిచ్చే పాడిగేదే మృతి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామానికి చెందిన ఆవుల రవిచందర్ తండ్రి పేరు నారాయణకి చెందిన పాడిగేదే శుక్రవారం రోజున ఉదయం పదకొండు గంటల సమయములో విద్యుత్ షాక్ తో పాలు ఇచ్చే పాడిగేదే మృతి చెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రవి చందర్ మాట్లాడుతూ సుమారుగా లక్ష రూపాయల విలువ గల తన పాడిగేదే విద్యుత్ షాక్ తో చనిపోవడంతో తన జీవనాధారం పోయిందని, ఆర్థికంగా నష్టపోయమని వాపోయాడు. తన కుటుంబం పాడిగేదే మీదనే అదారపడి బ్రతుకుతుందని ఆర్థికంగా నష్టపోయామని, ప్రభుత్వపరంగా తనకు జరిగిన నష్టాన్ని పరిశీలించి నష్టపరిహారం ఇప్పించి ఆర్థికముగా ఆదుకోవాలని అధికారులను వేడుకున్నారు.

## మూగ క్రికెటర్ పసుల రాజుకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి 5000/- ఆర్థిక సాయం..



భూపాలపల్లి సెప్టెంబర్ 25 రేగొండ (విజన్ ఆంధ్ర )పంజాబ్‌లో నిర్వహించనున్న 'డెఫ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్' (ఐపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికైన మూగ క్రీడాకారుడు పసుల రాజుకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అండగా నిలిచారు. పంజాబ్‌లో జరిగే పోటీలకు హాజరయ్యేందుకు క్రికెట్ బ్యాట్ మరియు ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఆయన రాజుకు రూ. 5,000 ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పసుల రాజును శాలువాతో ఘనంగా సత్కరించి, అతడి ప్రతిభను, సాధించిన ఘనతను గండ్ర వెంకటరమణారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. శారీరక లోపాన్ని అధిగమించి క్రీడల్లో రాణిస్తూ జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు ఎంపిక కావడం గర్వకారణమని కొనియాడారు. పంజాబ్‌లో జరగబోయే లీగ్‌లో రాజు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పట్టణీకరణ కాలుష్యానికి మొక్కల పెంపకమే పరిష్కారం

# ఘణంగా ఎన్ ఎస్ ఎస్ డే వారోత్సవాల వేడుకలు

హైదరాబాద్ : యోగ సెంటర్ గురువుపి లక్ష్మీ మహేందర్ పట్టణీకరణ వల్ల పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యాన్ని అరికట్టాలంటే పౌర సమాజంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం కాకుండా వాటిని సంరక్షించడం ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని అత్తాపూర్ యోగా సెంటర్ గురువు లక్ష్మీ నగర్ పార్క్ అధ్యక్షులు పి లక్ష్మి మహేందర్ పిలుపునిచ్చారు.

నేడు అత్తాపూర్ లక్ష్మి నగర్ పార్కులో అత్తాపూర్ యోగా సెంటర్ లక్ష్మినగర్ పార్క్ వాకర్ అసోసియేషన్ మరియు తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ డే వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కీర్తిశేషులు పద్మశ్రీ వనజీవి రామయ్య జ్ఞాపకార్థం గతంలో పార్కులో నాటిన రావి చెట్టు సంరక్షణ కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ప్రధానవక్తగా హాజరైన మాజీ ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు ప్రముఖ పత్రికా రచయిత నేదునూరి కనకయ్య మాట్లాడుతూ నిరుపేదల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ మహాత్మా గాంధీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భవించిందని ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు



స్వచ్ఛందంగా శ్రమదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల్లో మూడు విశ్వాసాలపై పర్యావరణ రక్షణ పై ఆరోగ్య సూత్రాలపై ఎయిడ్స్ వరదల నివారణ డ్రగ్స్ నిర్మూలన ప్రాణాంతక వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నారని కొనియాడారు.

లక్ష్మినగర్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ కన్వీనర్ నరసింహారావు మాట్లాడుతూ

దేశమంటే మట్టి కాదు దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ అప్పారావు వాక్యను స్ఫూర్తిగా తీసుకొనిఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు సమాజ సేవల్లో తరిస్తున్నారని అన్నారు.

వాకర్ అసోసియేషన్ ప్రతినిధులు వేంకటపతి రాజు కుమార్ రెడ్డి బాలకృష్ణ మాట్లాడుతూఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా సమాజానికి అందిస్తున్న సేవలు కోట్ల విలువైన సామాజిక ఆస్తులను సృష్టిస్తున్నారని అన్నారు. మాజీ సైనికుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు యువతను వ్యసనాల నుండి విముక్తి కల్పించి వికసిత భారత్ లక్ష్యసాధనలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు స్వచ్ఛంద సైనికులుగా ఎదగాలని అన్నారు. నా కోసం కాదు నీ కోసం అనే నినాదంతో ఎన్ ఎస్ ఎస్ సమాజ సేవలో దూసుకు పోతూ సమాజ వికాసం జాతీయ ఐక్యత సమాజ శ్రేయస్సుకు పాటు పడుతుందని

వక్తలు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల సేవలను ప్రశంసించారు.

స్వచ్ఛంద సేవలో పాల్గొని సమాజ మార్పుకు పాటుపడదామని బ్రహ్మానాయుడు కలికి మూర్తి అన్నారు ఈ కార్యక్రమానికి అత్తాపూర్ యోగ సెంటర్ సభ్యులు అత్తాపూర్ లక్ష్మినగర్ వాల్కర్స్ అసోసియేషన్ సభ్యులు బ్రహ్మయ్య నాయుడు కలికి మూర్తి పంచాక్షర రావు లక్ష్మి చంద్రా రెడ్డి బుచ్చయ్య కుమార్ రెడ్డి వి రాజు బాలకృష్ణ తదితరులు హాజరయ్యారు.

# పెంట్లవెల్లి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినుల ప్రతిభ



**- జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతులు సాధన**

కొల్లాపూర్,పెంట్లవెల్లి 25:(విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూల్ జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి డ్యాన్స్, సాంగ్స్, డ్రాయింగ్ పోటీల్లో పెంట్లవెల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు ద్వితీయ బహుమతులు సాధించి తమ పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులతో పాటు తోటి ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థినులను అభినందించారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకుంటూ జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, పాఠశాల కీర్తి ప్రతిష్టలను మరింత పెంచాలని వారు ఆశీర్వదించారు.

?ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ… “పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినులకు వాళ్లు హృదయపూర్వక అభినందనలు తెలిపారు .పోటీల్లో గెలవని మిగతా విద్యార్థులు ఎవరూ నిరుత్సాహపడకూడదు. పట్టుదలతో కఠోర శ్రమను నమ్ముకుంటే విజయం తప్పక వరిస్తుంది అని ,విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, అలాగే సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొని తమలోని ప్రతిభను వెలికితీయాలి” అని పిలుపునిచ్చారు.

?ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు సన్మానం చేసిన బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాథోడ్ సోనీ




ఆదిలాబాద్ (రూరల్ ) సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర): సాత్నాల మండలం రామాయి మరియు జామిని గ్రామములో మోడీ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు సేవ సంకల్ప అభియాన్ సంబరాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రం లో బిజెపి మహిళ మోర్చా అధ్యక్షురాలు రాథోడ్ సోనీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్ లను శాలువాలతో సన్మానించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, కిశోర బాలికలకు,బాలింతలకు, పోషక పదార్థాలు అందిస్తున్నారన్నారు.చిన్నారులకు ఆటపాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్పించి వారిని ఎదుగుదల చేయడంలో అంగన్వాడీ పాత్ర ఎంతో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు రాథోడ్ సోనీ, సాత్నాల మండల బీజేపీ ఇంచార్జి పోతరాజ్ రమేష్, సర్పంచ్ కుంచల మహేందర్, రాథోడ్ దినేష్ , రామకృష్ణ, సురేష్, మీరాబాయి, రేణుక బాయి మరియు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా “ప్రపంచ ఫార్మసిస్ట్ దివస్”




మహబూబ్ నగర్ : శుక్రవారం రోజు “ప్రపంచ ఫార్మసిస్ట్ దినం” రస్కరించుకుని పాత డి ఎమ్ హెచ్ ఓ కార్యాలయములో సమావేశం నిర్వహించడం జరిగింది. అంతకు ముందు కార్యక్రమమును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఇవీనా శ్రీ డా.ఏ .శ్రీనివాసులు మాట్లాడుతూ, ఆసుపత్రి మరియు ఆరోగ్య వ్యవస్థలో ఫార్మసీ అధికారుల పాత్ర కీలకమైనది మరియు అత్యంత ముఖ్యమైనదని తెలిపారు. ఫార్మసీ అధికారులు అందిస్తున్న సేవలను అభినందిస్తూ, ఆసుపత్రులు మరియు ఆరోగ్య సేవలు సజావుగా కొనసాగడంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని తెలిపారు.ఫార్మసీ అధికారులు అంకితభావంతో బాధ్యత,నిబద్ధతలతో రోగులకు సేవలు అందించాలని తెలిపారు.ఫార్మసీ సూపర్‌వైజర్‌గా గతంలో ఆమె అందించిన విలువైన సేవలకు గుర్తింపుగా శ్రీమతి రాధా భాయి గారిని సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో

డా. విద్య – సీహెచ్ఐ కోఆర్డినేటర్

డా. శివకాంత్ – ఎం.హెచ్.ఎన్. నోడల్ అధికారి, మరియు జిల్లా లోనిగ్రాజ లకు చెందిన ఫార్మసీ అధికారులు పాల్గొన్నారు.

# వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలను సమగ్రంగా రూపొందించాలి:

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ :ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలలో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికల రూపకల్పనపై అడ్డాకల్, భూత్పూర్, చిన్నచింతకుంట, దేవరకద్ర, జడ్చర్ల, కోయిలకొండ, కౌకుంట్ల, మూసాపేట, రాజాపూర్ తొమ్మిది మండలాల సర్పంచులు, ఎం.పి.డి.ఓలు, ఎం.పి.ఓలు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,

గ్రామసభల్లో చర్చించాల్సిన అంశాలు, గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు, ప్రభుత్వ పథకాలు, అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకునే విధానాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ముఖ్యంగా వి.బి.జి. రామ్‌జీ పథకం కింద గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలలో పొందుపర్చువాలని అన్నారు.

గ్రామాభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అక్టోబర్ 1 నుంచి 2027 జూన్ వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి దోహదపడే పనులను గుర్తించి, వాటిని వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికల్లో పొందుపరచాలని తెలిపారు.

ఎల్ నీనో వల్ల జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున భూగర్భ జలాలపై వాటి ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో నీటి భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా అవసరమైన ప్రాంతాల్లో




చెక్‌డ్యామ్‌లు, ఫామ్ పాండ్లు, పర్కొలేషన్ ట్యాంకులు, రీచార్జ్ నిర్మాణాలు, రీచార్జ్ బోర్‌వెల్లు, సోక్‌పిట్లు వంటి పనులను చేపట్టాలని తెలిపారు.

వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల రీచార్జ్, వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం పెంపు, పంటల వైవిధ్యీకరణ వంటి అంశాలను ప్రణాళికల్లో చేర్చాలని సూచించారు. గ్రామాల వారీగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలను ఈ నెల 30వ తేదీలోగా సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు.

నీటి సంరక్షణ తో పాటూ, మౌలిక వసతుల కల్పన, జీవనోపాధి అభివృద్ధి, వర్షాభావ పరిస్థితుల నివారణ అనే నాలుగు ప్రధాన రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

గ్రామాలలో పాఠశాల, గ్రామ పంచాయతీ, వి.ఓ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ప్రహరీ గోడలు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు తదితర మౌలిక అవసరాలను గుర్తించి ప్రణాళికల్లో చేర్చాలని తెలిపారు.

అక్టోబర్ 2న నిర్వహించనున్న గ్రామసభల్లో గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించి, అవసరమైన తీర్మానాలు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ, గ్రామాభివృద్ధిలో సర్పంచులు పునాది వంటివారని అన్నారు. గ్రామాల్లో ఎదురయ్యే సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పరిష్కరించుకోవాలని సూచించారు.

ప్రభుత్వం నుంచి అందాల్సిన నిధులు, సౌకర్యాలను పొందేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని తెలిపారు. పరిష్కరించాల్సిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువస్తే, ప్రభుత్వ స్థాయిలో వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద నాయక్, మిషన్ భగీరథ ఇంట్రా

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయాబాయి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి తమ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న పథకాలను సర్పంచులకు వివరించారు. ఆయా శాఖల పరిధిలో ఉన్న పథకాలకు అనుగుణంగా గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికల్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.సి.ఈ.ఓ, ఇన్‌చార్జి డి.పి.ఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ నరసింహులు, జిల్లా అధికారులు, ఎం.పి.డి.ఓ లు, ఎం.పి.ఓ లు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎఫ్ఏలు, టీఏలు, వి.బి.జి. రామ్‌జీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తుది దశకు చేరుకున్న మునిపల్లి-చందాపూర్ బీటీ రోడ్డు పనులు..

మునిపల్లి మండలం సెప్టెంబర్ 25:-(విజన్ ఆంధ్ర) : రూ. ఒక కొట్టి 96 లక్షల నిధులతో చేపట్టిన మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ప్రత్యేక చెరువుతో.... అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయి. మునిపల్లి-చందాపూర్ 2. 80 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మల పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో మంత్రిగారి ప్రత్యేక చొరవతో ఈ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రజల అవసరమే ప్రాధాన్యతగా అభివృద్ధే లక్ష్యంగా మంత్రిగారి కృషి కొనసాగుతూనే ఉంటుంది.

## విద్యుత్ఘాతంతో ఆవు మృతి

కుకునూరుపల్లి, సెప్టెంబర్ 25,విజన్ ఆంధ్ర : విద్యుత్ఘాతంతో ఆవు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని చిన్నకిష్టాపూర్ లో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిన్న కిష్టాపూర్ గ్రామంలోని బంధం చెరువు వద్ద నున్న వెంచర్ వద్ద మేతకు వెళ్లిన గొట్టం గోపాల్ రెడ్డి కి చెందిన ఆవు కరెంటు షాక్ తో మృతి చెందింది. పశు వైద్య అధికారులకు సమాచారం అందించగా, వారు వచ్చి పరీక్షించగా అప్పటికే మృతి చెందింది. ఆవు విలువ 80000వేల రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతు వేడుకున్నాడు.



# భక్తి శ్రద్ధలతో ఐడీఓసీ గణేష్ విగ్రహ నిమజ్జనం

నిజామాబాద్, సెప్టెంబర్ 25 :( విజన్ ఆంధ్ర ) సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రతిష్ఠించిన వినాయకుని నిమజ్జనోత్సవం శుక్రవారం సాయంత్రం భక్తి శ్రద్ధలతో కొనసాగింది. విఘ్నాలు తొలగించే ఆది దేవుడైన గణనాథుడిని అందంగా అలంకరించిన రథంలోకి చేర్చి, నిమజ్జనానికి తరలించారు. శోభాయాత్ర సందర్భంగా దారి పొడుగున నిజామాబాద్ కలెక్టరేట్ లోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు భక్తి గీతాలు ఆలపిస్తూ, భజనలు చేస్తూ ఆనందోత్సాహంతో నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టరేట్ లోని ఆయా విభాగాల సూపరింటెండెంట్లు శ్రీనివాస్, భాస్కర్ ఇతర అధికారులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు.



# ఘనంగా 'నమామి భారతం' కార్యక్రమం

ముధోల్ : సెప్టెంబర్ 25: విజన్ ఆంధ్ర. విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో ముధోల్ పట్టణంలో 'నమామి భారతం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాశిశుమందిరాలు, సంఘంలోని వివిధ క్షేత్రాల కార్యకర్తలు, పోషకులు, పూర్వ విద్యార్థులు, పూర్వ ఆచార్యులు, ఆచార్యులు, విద్యార్థులు, ప్రబంధకారిణీ సభ్యులు, సంచాలన సమితి సభ్యులు, సలహా సమితి సభ్యులు, విద్వత్ సమితి సభ్యులు, హితైషులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహికంగా సంపూర్ణ వందేమాతరం గేయాన్ని ఆలపించారు.

ముధోల్ లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలతో పాటు రబీంద్ర హైస్కూల్లో కూడా ఒకే సమయంలోఈకార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు ప్రాంగణాల్లో కలిపి సుమారు 2500 మంది పాల్గొని వందేమాతరం గేయాన్ని ఆలపించడంతో దేశభక్తి భావం వెల్లివిరిసింది. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు, ఆచార్యులు, కార్యకర్తలు, పూర్వ విద్యార్థులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



ఈ కార్యక్రమానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా కుటుంబ ప్రబోధన్ ప్రముఖ్ శ్రీ సంజయ్ పాండే ప్రధాన వక్తగా హాజరై పాల్గొన్న వారికి మార్గదర్శనం చేశారు. భారతీయ సంస్కృతి, దేశభక్తి, జాతీయ భావనలను ప్రతి ఒక్కరిలోపెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమం ఘనంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగింది.

# భోసి శ్రీ వరసిద్ధి కర్ర వినాయక స్వామి నిమజ్జనోత్సవం

తానూర్ : సెప్టెంబర్ 25: విజన్ ఆంధ్ర : తానూర్ మండలం భోసి గ్రామంలో శ్రీ వరసిద్ధి కర్ర వినాయక స్వామి నిమజ్జనోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో భక్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిమజ్జన శోభాయాత్రనుఉత్సాహంగా నిర్వహించారు.

భక్తులజయజయధ్వానాలు, మంగళవాయిద్యాలు, భక్తిగీతాల నడుమ స్వామివారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశంలో శ్రీ వరసిద్ధి కర్ర వినాయక స్వామి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేశారు.



# అధికారులు.. ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

**- ప్రజలకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలి**

**- సర్వసభ్య సమావేశంలో శాఖల పనితీరుపై సమీక్ష**

నార్నూర్: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరుతాయని డీఎల్పీవో ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల



పనితీరుపై సమీక్ష చేపట్టారు.

విద్యాశాఖ పనితీరుపై స్థానిక సర్పంచ్‌లు అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలపై పర్యవేక్షణ కొరవడిందని, ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు. అదేవిధంగా మండలంలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని, నిరంతర విద్యుత్ సరఫరాకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా డీఎల్పీవో ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలో ఏదైనా సమస్య తలెత్తితే సంబంధిత శాఖల అధికారులు ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అత్యవసర సమస్యలుంటే ఎంపీడీవో లేదా సంబంధిత శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.

సమావేశంలో ఎంపీడీవో పుల్లారావు, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్‌సుందర్, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ శ్రీనివాస్, సీడీపీవో శారదతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ యువమోర్చా నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులుగా కృష్ణారెడ్డి నియామకం

?సారంగాపూర్ సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర) : భారతీయ జనతా యువమోర్చా నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులుగా కృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ పెద్దల ఆదేశాలు మరియు ఆశీస్సులతో నియామక పత్రం ఖరారైంది. మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎన్. రాంచందర్ రావు మరియు నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీ రాథోడ్ రితేష్ ఆదేశాల మేరకు, నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆశీస్సులతో ఈ నియామకం జరిగిందని యువమోర్చా జిల్లా అధ్యక్షులు నిరంజన్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి, యువతలో బీజేపీ సిద్ధాంతాలను తీసుకువెళ్లడానికి నిరంతరం శ్రమిస్తానని నూతన ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి తెలిపారు. బిజెపి యువమోర్చా నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి ఎన్నికైన సందర్భంగా నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యేకు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన పార్టీ శ్రేణులకు, పెద్దలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇటీవల రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన సంఘటన పై కుటుంబ సభ్యులను పరామర్శించిన జైనూర్ మార్కెట్ చైర్మన్ కూడుమేత విశ్వనాథ్, అత్రం అనిల్ కుమార్

లింగాపూర్ సెప్టెంబర్ 25(విజన్ఆంధ్ర) : ఇటీవల ఆదిలాబాద్ రిమ్స్ఆసుపత్రి లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఏసి పెళ్లిపోయిన ఘటనలో పలువురు అమాయక పసి పిల్లలు మృతి చెందారు. దీంతో లింగాపూర్ మండలంలోని కన్ చల్ పల్లి పరిధిలోని ముల్లగూడ గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన కొలందుర్గ బాయి (వ)మారుతీ కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ ఘటనలో దంపతుల యొక్క చిన్నారి మృతి చెందడంతో కుటుంబ సభ్యులను శుక్రవారం ఈ



జైనూర్ మార్కెట్కమిటీ చైర్మన్ అత్రం అనిల్ కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మెస్రం, బాధిరావు, నాను నాయక్, గునూర్ (బి )సర్పంచ్,శేష్ నారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ల దరఖాస్తుల పరిశీలనకు గడువు పొడిగింపు..

### చేయూత కొత్త పెన్షన్ దరఖాస్తుల పరిశీలన గడువు సెప్టెంబర్ 30 వరకు పొడిగింపు

భూపాలపల్లి రేగొండ సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర): చేయూత సామాజిక భద్రత పెన్షన్లకు కొత్తగా వచ్చిన దరఖాస్తుల పరిశీలనకు ప్రభుత్వం గడువు పొడిగించింది. ఇప్పటివరకు సెప్టెంబర్ 25 వరకు ఉన్న గడువును సెప్టెంబర్ 30 వరకు పొడిగిస్తూ సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫీల్డ్ స్థాయి అధికారులు ఎస్ ఐ ఆర్ విధులు, వినాయక నిమజ్జన ఏర్పాట్లు, ఇతర బాధ్యతల్లో నిమగ్నమై ఉండటంతో నిర్ణీత గడువులో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయలేకపోతున్నామని వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు చేయూత కొత్త పెన్షన్ దరఖాస్తుల పరిశీలనను పొడిగించిన గడువులోగా పూర్తిచేయాలని సెర్ప్ ఆదేశించింది. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అర్హత కలిగిన ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

## రైల్ కిందపడి ఓ వ్యక్తి మృతి



జహీరాబాద్ టౌన్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 25 : జహీరాబాద్ రైల్వే స్టేషన్లో శుక్రవారం సాయంత్రం ఓ వ్యక్తి రైల్ ఎక్కుతూ కాలు జారి రైలు కింద పడి మృతి చెందారు. హోతి కే కు చెందిన మునగాల శివయ్య(57) రైలెక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి రైల్ కింద పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.మృతునికి భార్య శోభమ్మ నలుగురు పిల్లలు ఇద్దరు కుమార్తెలు ఇద్దరు కుమారులు ఉన్నారు. శివయ్య కష్టపడి పని చేసే వాళ్ళని కుటుంబాన్ని పోషించే శివయ్య మృతితో కుటుంబం వీధిపాలైంది.కుటుంబానికి ఆధారంగా ఉన్న శివయ్య అకాల మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. హోతి కే ప్రజలు విషాదఛాయలు అల్ముకున్నాయి. కేసు నమోదు చేసుకొని రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

### ఆసుపత్రి పారిశుద్ధ్యంపై సూపరింటెండెంట్ ఆగ్రహం

నార్నూర్, సెప్టెంబరు 25: ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించే సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జూజ సూపరింటెండెంట్ డాక్టర్ ఉపేందర్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు వివరాలు, శానిటేషన్ సిబ్బంది విధులపై ఆరా తీశారు.

ఆసుపత్రి పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం కనిపించడంతో సూపరింటెండెంట్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విధుల విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

రోగులతో మర్యాదగా మెలగాలి

ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని డాక్టర్ ఉపేందర్ సూచించారు. రోగులు, వారి సహాయకులతో మర్యాదగా మాట్లాడి, వారికి అవసరమైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. సిబ్బంది మధ్య విభేదాలకు తావులేకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



త్వరలో పోస్టుల భర్తీ

ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న జూజ పోస్టుల భర్తీకి ప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. సిబ్బంది సమష్టిగా పనిచేసి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

తనిఖీ సందర్భంగా ఆసుపత్రి ణణూ జితేందర్రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ సంజీవ్ ఆడే, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

### అశోక్ టౌన్షిప్లో ఘనంగా మహాగణపతి నిమజ్జన వేడుకలు

నిజామాబాద్ సెప్టెంబర్25:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా .ఆర్.భూపతి రెడ్డి నివాసం ఉండే అశోక్ టౌన్షిప్లో ప్రతిష్ఠించిన మహాగణపతి నిమజ్జనోత్సవ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పాల్గొన్నారు. మహాగణపతి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి భక్తులు, నిర్వాహకులు భారీగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం భక్తులతో కలిసి గణనాథుడికి పూజలు చేసి, నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించే ఆ లంబోదరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని




ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అశోక్ టౌన్షిప్ ప్రజలకు, నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలతో శోభాయాత్రను ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధల మధ్య మహాగణపతి నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

# చెత్త వేస్తే జరిమానా.. కేసు తప్పదు!

- రోడ్డుపై చెత్త వేసిన దంపతులకు రూ.500 జరిమానా
- వేసిన చెత్తను వారితోనే తొలగింపజేసిన జీడిమెట్ల సర్కిల్ అధికారులు
- ప్రతిరోజూ ఉదయం పారిశుద్ధ్యంపై డీసీ శంకర్ సింగ్ క్షేత్రస్థాయి పర్యవేక్షణ
- ప్రజా సమస్యలపై ఆరా.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర): రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తూ పరిసరాలను అపరిశుభ్రం చేసే వారిపై కుత్బుల్లాపూర్ జోన్ అధికారులు చర్యలు చేపడుతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయం సమీపంలోని రాయల్ వైన్స్ రహదారిపై చెత్త వేస్తున్న దంపతులను అధికారులు గుర్తించారు. వారు రోడ్డుపై వేసిన చెత్తను వారితోనే తొలగింపజేసి, రూ.500 జరిమానా విధించారు.

**ఉదయమే క్షేత్రస్థాయిలో డీసీ పర్యటన**



జీడిమెట్ల సర్కిల్-55 డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్ ప్రతిరోజూ ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య, పరిశుభ్రత పనులను స్వయంగా పరిశీలిస్తున్నారు. రహదారులు, కాలనీలు, ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించడంతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. సమస్యలను గుర్తించిన వెంటనే సంబంధిత సిబ్బందికి సూచనలు చేస్తూ పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు.

**'పరిశుభ్రత అందరి బాధ్యత'**

ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రోడ్లపై చెత్త వేయడం వల్ల పారిశుద్ధ్య సమస్యలు తలెత్తడంతోపాటు ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. చెత్తను రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన వాతావరణాన్ని సాధించగలమని పేర్కొన్నారు.

**'నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు'**

రోడ్లపై చెత్త వేస్తూ పరిసరాలను అపరిశుభ్రం చేసే వారిపై ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించడంతోపాటు, అవసరమైతే పోలీస్ కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని తెలిపారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికీ ప్రాధాన్యం**

పారిశుద్ధ్య పనుల పరిశీలనకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయి పర్యటనల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను డీసీ శంకర్ సింగ్ తెలుసుకుంటున్నారు. స్థానికుల నుంచి సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు సూచనలు చేస్తున్నారు. జీడిమెట్ల సర్కిల్ పరిధిలో పరిశుభ్రత, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

---

## పర్యాటక దినోత్సవాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించేందుకు శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ విజయలక్ష్మి.

భూపాలపల్లి సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర ) పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని 26వ రేగొండ మండలం పాండవుల గుట్ట వద్ద నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమానికి వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాంగణం, సందర్శకులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను ఆమె పరిశీలించారు. పర్యాటక దినోత్సవాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించేందుకు శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి రఘు, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## బీజేపీ యువమోర్చా నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులుగా కృష్ణారెడ్డి నియామకం

?సారంగాపూర్ సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర) : భారతీయ జనతా యువమోర్చా నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులుగా కృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ పెద్దల ఆదేశాలు మరియు ఆశీస్సులతో నియామక పత్రం ఖరారైంది. మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎన్. రాంచందర్ రావు మరియు నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీ రాథోడ్ రితేష్ ఆదేశాల మేరకు, నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆశీస్సులతో ఈ నియామకం జరిగిందని యువమోర్చా జిల్లా అధ్యక్షులు నిరంజన్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి, యువతలో బీజేపీ సిద్ధాంతాలను తీసుకువెళ్లడానికి నిరంతరం శ్రమిస్తానని నూతన ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి తెలిపారు. బీజెపి యువమోర్చా నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి ఎన్నికైన సందర్భంగా నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నివాసంలో



ఎమ్మెల్యేకు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన పార్టీ శ్రేణులకు, పెద్దలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

---

# అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25,(విజన్ ఆంధ్ర ) : ప్రజలకు నిరంతరం శుద్ధమైన త్రాగునీటిని అందించే లక్ష్యంతో చేపట్టిన అమృత్ 2.0 పథకం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకంలో భాగంగా నస్పూర్‌లోని ఆరేకే-6 వద్ద నిర్మిస్తున్న 1 వేయి కిలోలీటర్ల సామర్థ్యం గల ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్, హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్మిస్తున్న 1 వేయి 500 కిలోలీటర్ల సామర్థ్యం గల ఈ.ఎల్.ఎస్.ఆర్. నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పనులను నిర్దేశిత



ప్రమాణాలు, నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పనులలో జాప్యం లేకుండా అదనపు కార్మికులను సమీకరించి, శ్రామిక బలాన్ని పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన త్రాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అధికారులు, ఎల్.పి.జి. డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు ఎల్.పి.జి. గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం వినియోగదారుల ఈ-కెవైసి ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేసేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ పిల్లల పాఠశాల సందర్శన,



**•న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ బధిరుల దినోత్సవం హాజరైన సీనియర్ సివిల్ జడ్జి,**

**• న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి తాడూరు మహతి వైష్ణవి.**

భూపాలపల్లి సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర ) ప్రపంచ బదిరుల దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణంలోని స్థానిక దివ్యాంగ పిల్లల పాఠశాలను శుక్రవారం సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గౌరవనీయులు శ్రీమతి తాడూరు మహతి వైష్ణవి సందర్శించారు. పాఠశాలలో విద్యనభ్యసస్తున్నటువంటి పిల్లల యొక్క స్థితిగతులను, విద్యా బోధన సంబంధిత విషయాలను, వారికి కల్పిస్తున్నటువంటి సౌకర్యాలను జడ్జి పరిశీలించారు.పిల్లల యొక్క సంక్షేమార్థం సహాయం కావలసి వస్తే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించాలని నిర్వాహకులకు జడ్జిగారు సూచించారు. పిల్లలకు బదిరుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో మాట్లాడుతూ ఆహ్లాదంగా గడిపారు. అనంతరం వారికి చాక్లెట్లు పండ్లు పంపిణీ చేశారు.న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మెడికల్ క్యాంపులో పిల్లలకి ఆరోగ్య పరీక్షలు చేయించారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగ పిల్లల పాఠశాల నిర్వాహకులు రాజయ్య, రజిత, మెడికల్ ఆఫీసర్ రుచిత, ఏఎన్ఎం స్వప్న, న్యాయ సేవాధికార సంస్థ సూపరిడ్డెంట్ రఘురాం, సిబ్బంది అంబాల దేవేందర్, గోపాల్, రమేష్, రాజకుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఖో-ఖోలో జయకేతనం!

- అండర్-17 జోనల్ కిరీటం ఇన్ఫ్యాంట్ జీసస్ సొంతం
- నాలుగు మండలాల పోరులో అగ్రస్థానం.. తొలి ప్రైవేట్ పాఠశాలగా ఘనత
- వేగం.. వ్యూహం.. సమష్టి ఆటతీరుతో ప్రత్యర్థులపై పైచేయి



షాద్నగర్ విజన్ ఆంధ్ర, సెప్టెంబర్ 25 : ఖో-ఖోలో శంషాబాద్‌లోని ఇన్ఫ్యాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. 70వ ఎసీఎఫ్ అండర్-17 జోనల్ ఖో-ఖో పోటీల్లో సత్తా చాటి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. నాలుగు మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల జట్లు తలపడిన పోరులో అగ్రస్థానంలో నిలిచి జోనల్ కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. జోనల్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన తొలి ప్రైవేట్ పాఠశాలగా అరుదైన ఘనత సాధించారు.ఈ నెల 17 నుంచి ఇన్ఫ్యాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా 70వ ఎసీఎఫ్ అండర్-17, అండర్-14 వాలీబాల్, ఖో-ఖో పోటీలను నిర్వహించారు. శంషాబాద్ జోనల్ సెక్రటరీ కె.బాబయ్య పర్యవేక్షణలో జరిగిన పోటీల్లో వివిధ పాఠశాలల బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అండర్-17 ఖో-ఖోలో ఇన్ఫ్యాంట్ జీసస్ క్రీడాకారులు ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించారు. వేగం, పక్కా వ్యూహం, జట్టు సమన్వయంతో ప్రత్యర్థులపై పైచేయి సాధిస్తూ చివరి వరకు పట్టు వీడకుండా పోరాడి విజేతలుగా నిలిచారు.


'పట్టుదలకు నిదర్శనం'

పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ విద్యార్థుల విజయం పాఠశాలకు గర్వకారణమన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యమిస్తూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనకు ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. జోనల్ విజయంతో ఆగకుండా జిల్లా, రాష్ట్ర స్థాయిలోనూ సత్తా చాటాలని ఆకాంక్షించారు.

'ఇదే జోరు కొనసాగించాలి'

ఫాదర్ కిశోర్ మాట్లాడుతూ... ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. క్రీడలు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇదే పట్టుదలతో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజయాలు సాధించాలని సూచించారు. విజేత క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు ఆనంద్ రెడ్డి, రవి, రాజు, దీప్తి, సురేఖ అభినందించారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి జిల్లా, రేగొండ, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర )రేగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు గజ్జెల వినీత--సుమన్ దంపతుల ఏకైక పుత్రుడు లిగజ్జెల యశ్విన్‌లి మొదటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి హాజరై చిన్నారిని యశ్విన్‌ను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గండ్ర వెంకట రమణా రెడ్డి చిన్నారి యశ్విన్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్,్రాూజూ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కొలెపాక బిక్షపతి,బి.సి సెల్ అధ్యక్షులు బండి రమేష్, బిఆర్ఎస్ యూత నాయకులు బిఆర్ఎస్ ్రాఎ సెల్ టౌన్ అధ్యక్షులు గజ్జెల రామకృష్ణ, మైస జగదీష్, గజ్జెల సురేష్, కుర్రి బిక్షపతి తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియపరచడం జరిగింది.

# వయోవృద్ధుల సంక్షేమం, రక్షణకు ప్రాధాన్యత

**- డీఎస్పీ సంపత్‌రావు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**



భూపాలపల్లి, సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర) : అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు వయోవృద్ధుల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. భూపాలపల్లిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్‌ను డీఎస్పీ సంపత్‌రావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం, రక్షణ మరియు గౌరవప్రదమైన జీవనానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం--2007పై ప్రజలు, కుటుంబ సభ్యులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వయోవృద్ధుల హక్కులను పరిరక్షిస్తూ, వారికి అవసరమైన సహాయం, భద్రత మరియు సంక్షేమ సేవలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.వయోవృద్ధులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ వయోవృద్ధుల పట్ల గౌరవం, బాధ్యతతో వ్యవహరించాలని డీఎస్పీ సంపత్‌రావు పేర్కొన్నారు.

వయోవృద్ధుల రక్షణకు సంబంధించిన చట్టాలు, వారి హక్కులు మరియు అందుబాటులో ఉన్న సహాయ సేవల వివరాలను తెలియజేసే బోర్డులను జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ ముందు స్పష్టంగా కనిపించే విధంగా డిస్ప్లే చేయాలని డీఎస్పీ సూచించారు. వయోవృద్ధులకు తమ హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించడంతో పాటు, వారు ఎదుర్కొనే సమస్యలపై పోలీస్ శాఖ తక్షణమే స్పందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

వారోత్సవాల్లో భాగంగా వయోవృద్ధుల హక్కులు, ఆరోగ్యం, భద్రత, సామాజిక భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు చట్టపరమైన రక్షణపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎస్ఐలు పవన్, శ్రావణ్, డీసీపీఓ వెంకటస్వామి, జూనియర్ అసిస్టెంట్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.